క్లుప్తంగా

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక


పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

కోరుట్ల : పట్టణంలోని కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. మెట్‌పల్లిలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రెండు కిలోమీటర్ల రన్నింగ్ పోటీల్లో వనజ ప్రథమ, సారిక ద్వితీయ, మూడు కిలోమీటర్ల రన్నింగ్ పోటీల్లో విశ్వని తృతీయ స్థానం, 200 మీటర్ల రన్నింగ్ పోటీల్లో హర్షవర్ధిని ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

పరామర్శ

రాయికల్: పట్టణ వర్తకసంఘం అధ్యక్షుడు, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ ఎలుగందుల సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతుండగా గురువారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఆయనను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, వైస్‌చైర్మన్ రమాదేవి, ఏఎంసీ చైర్‌పర్సన్ మారంపల్లి రాణి, తదితరులున్నారు.

'మహిళల చూపు బీజేపీ వైపు'

- పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి

జగిత్యాలటౌన్: మహిళలంతా భబీజేపీ వైపే చూస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి అన్నారు. పట్టణానికి చెందిన బీఆర్ఎస్ 35వ వార్డు మహిళా అధ్యక్షురాలు సింగం పద్మ, పెంట శారద, గంట నీలిమా, వెల్డి లత, భోగ విజయతో పాటు 20 మంది మహిళలు పార్టీలో చేరగా వారికి కండువాలు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగాత శ్రావణి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా బిల్లుతో మహిళలు బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. పేద మహిళలకు ఉజ్వల పథకం కింద సబ్సిడీ గ్యాస్ అందిస్తున్నామని తెలిపారు. పసుపు బోర్డు ఏర్పాటు, గిరిజన యూనివర్సిటీ ఇచ్చిన హామీకి బీజేపీ కట్టుబడి ఉందనడానికి నిదర్శనమన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు టీఆర్‌నగర్‌లో భగత్‌సింగ్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ నవదుర్గా సేవా సమితి అమ్మవారి వద్ద నిర్వహించిన బోనాల జాతరలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి రాజుతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

పెగడపల్లి: మండలంలోని అయితిపల్లిలో నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు మద్దతుగా మండల కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసేపథకా ల ను వివరించారు. ఆరు గ్యారంటీ కార్డులు పంపిణీ చేస్తూ కాంగ్రెస్‌కే ఓటేయాలని అ భ్యర్థించారు. నాయకులు రాంరెడ్డి, మల్లయ్య, ఆంజ నేయులు, రవి, నిచ్చిత్‌రెడ్డి, కొమురయ్య న ర్స య్య, రాజు, సంజీవ్, తదితరులు పాల్గొన్నా రు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం


అన్నదానం చేస్తున్న క్లబ్ సభ్యులు

మెట్‌పల్లి: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కంటి వైద్య నిపుణుడు వెంకటేశ్వర్లు వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నదానం నిర్వహించారు. అధ్యక్షుడు ఆంజనేయులు, ఇల్లెందుల శ్రీధర్, ఆల్ రౌండర్ గంగాధర్, రాజేందర్ తదితరులున్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

మెట్‌పల్లిరూరల్: మండలంలోని వేంపేట గ్రామంలో విష జ్వరాలతో బాధపడుతుండగా బుధవారం గ్రామానికి చెందిన 9వ వార్డు మెంబర్ పద్మ–చంద్రశేఖర్‌రెడ్డి సొంత డబ్బులతో గ్రామంలోని డ్రైనేజీలు, పలుచోట్ల దోమల మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇక్కడ ఉపసర్పంచ్ ప్రవీణ్, తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కోరుట్ల రూరల్ : మండలంలోని పైడిమడుగు గ్రామ శివారులో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే... మల్లాపూర్ మండలం సాతారం గ్రామానికి చెందిన రమణ, రాకేశ్ పని నిమిత్తం ద్విచక్రవాహనంపై కోరుట్ల వైపు వెళ్తుండగా పైడిమడుగు శివారులో బైక్ అదుపు తప్పి చెట్టుకు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు గాయపడగా చికిత్స నిమ్మితం కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.


రాయికల్ : పూజలు చేస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్


కోరుట్ల రూరల్ : మాదాపూర్‌లో దుర్గామాత పూజల్లో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

దేవీ శరన్నవరాత్రోత్సవాలను జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద అన్నదానాలు, కుంకుమార్చనలు, విశేష పూజలు చేపడుతున్నారు. గురువారం వివిధ రూపాల్లో అమ్మవారు దర్శనమిచ్చారు. ప్రజాప్రతినిధులు, నాయకులు దర్శించుకొని పూజలు చేశారు. ఆయా మండపాల్లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ప్రత్యేక పూజలు చేశారు. ఇబ్రహీంపట్నం మండలంలో దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


రాయికల్ : కిష్టంపేటలో భోగ శ్రావణిని సన్మానిస్తున్న దుర్గామాత కమిటీ సభ్యులు


ఇబ్రహీంపట్నం : వేములకుర్తిలో దుర్గామాతకు పూజలు చేస్తున్న భక్తులు


సారంగాపూర్ : దుబ్బ రాజన్న ఆలయంలో స్కందమాత రూపంలో అమ్మవారు


కోరుట్ల: అమ్మవారికి గాజులు సమర్పిస్తున్న భక్తులు


పెగడపల్లిలో కుంకుమపూజలు చేస్తున్న మహిళలు


జగిత్యాల రూరల్: మహా చండీ దేవి అలంకరణలో అమ్మవారు


ఇబ్రహీంపట్నం : బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

'వైఎస్సార్‌టీపీని ఆదరించండి'


మాట్లాడుతున్న సత్యరాజ్ వర్మ

మల్యాల: మండలంలోని మ్యాడంపల్లి, తక్కళ్లపల్లి, మల్యాల, రామన్నపేట, ముత్యంపేట కొండగట్టు గ్రామాల్లో గురువారం వైఎస్సార్‌టీపీ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి సత్యరాజ్ వర్మ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల కోసం పాటుపడే నాయకులకే ఓటు వేయాలన్నారు. చొప్పదండి నియోజకవర్గ అభ్యర్థిగా టికెట్ జాబితాలో తన పేరు ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌టీ పార్టీ పట్ల ప్రజల్లో సానుకూల దృక్పథం ఉందని, ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌టీపీకి మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ నాయకులు కాముని గంగాధర్, ప్రేమ్ సాగర్, కంబం సాగర్, కామ్రేడ్ రమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సైక్లింగ్‌తో ఆరోగ్యం


అవగాహన కల్పిస్తున్న కిషన్

ఇబ్రహీంపట్నం: సైక్లింగ్‌తో ఆరోగ్యంగా ఉంటామని నిర్మల్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన సైక్లింగ్ క్లబ్ ఫౌండర్, రాష్ట్రపతి ఉత్తమ ఉపాధ్యా అవార్డు గ్రహీత వాల్గొట్ కిషన్ తెలిపారు. గురువారం మండలంలోని ఫకీర్‌కొండాపూర్‌లో ఆయన మాట్లాడారు. సైక్లింగ్‌తో ఇతర వ్యాధులు దరిచేరకుండా చురుగ్గా ఉండవచ్చన్నారు. కార్యక్రమంలో ఖానాపూర్ సైక్లింగ్ క్లబ్ కన్వీనర్ శ్రీరాముల వేణుగోపాల్, నాయకులు గుంటి దేవయ్య, వెంకటరమణ, వార్డుసభ్యులు నర్సయ్య, దేవయ్య, సంజీవ్, ప్రవీణ్, బాలు పాల్గొన్నారు.

'సభకు తరలిరావాలి'

కథలాపూర్: మేడిపెల్లిలో ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ శుక్రవారం పాల్గొనే బహిరంగ సభకు మండలకాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలని ఆ పార్టీ నాయకులు కాయితి నాగరాజు, ఎండీ అజీమ్ కోరారు. మండలంలోని 19 గ్రామాలనుంచి సభకు పెద్దఎత్తున తరలిరావాలన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ


బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

మెట్‌పల్లి: బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు. పట్టణంలోని జ్ఞానోదయ కళాశాలలో గురువారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అందంగా పేర్చిన బతుకమ్మ వద్ద విద్యార్థినులు ఆడిపాడారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ఉపన్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత


బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

రాయికల్ : మండలంలోని భూపతిపూర్ గ్రామంలో నిర్వహించే క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు గురువారం ముగిశాయి. విజేతగా జేసీ వారియర్స్, రన్నర్‌గా ఏవీ టీంలు నిలిచాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, ఉపసర్పంచ్ వేణు, వైస్ ఎంపీపీ మహేశ్వర్‌రావు, విజేత స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు సోమ నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొప్పుల గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి


మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ రాజ సుమన్‌రావు

గొల్లపల్లి: మంత్రి కొప్పుల ఈశ్వర్ గెలుపునకు ప్రతికార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పీఏసీఎస్ చైర్మన్ రాజసుమన్‌రావు పిలుపునిచ్చారు. మండలంలోని గుంజపడుగు, గంగదేవిపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ గ్రామ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలందరికీ అందాయన్నారు. అన్ని వర్గాలకు మేలు కలిగేలా సీఎం కేసీఆర్ మేనిఫెస్టో రూపొందించారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, మాజీ అధ్యక్షుడు క్యాతం రవీందర్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రమేశ్, ప్యాక్స్ చైర్మన్ నవ్వ తిరుపతి, రాజ్‌కుమార్, రవి, ఉపసర్పంచ్ చంద్రశేఖర్, జలేందర్, చంద్రన్న, గాంధీ, సాయి, అంజన్న, బుర్ర తిరుపతి పాల్గొన్నారు.

పెగడపల్లిలో..

పెగడపల్లి: మండలకేంద్రంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటా ఈశ్వరన్న, అభివృద్ధి, సంక్షేమం పేరిట గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టిన నాయకులు మంత్రి కొప్పుల ఈశ్వర్ హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకా గురించి ప్రజలకు వివరించారు. ధర్మపురిలో కారు గుర్తుకు ఓటువేసి ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, కరుణాకర్‌రావు, స్వామి, ప్రవీణ్‌రావు, లోకేష్, లక్ష్మీనారాయణ, ప్రదీప్, శాంతపురావు, లచ్చయ్య, రమేశ్, పద్మ, జమున గంగమ్మ, రమేశ్, మునయ్య, తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రోడ్డు పనులు ప్రారంభించేదెప్పుడో ?

- కోరుట్ల జంబిగద్దె నుంచి సంగెం – రోడ్డు పనులకు రూ.97 లక్షలు మంజూరు
- టెండర్ పూర్తయినా పనులు ప్రారంభించని వైనం
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు


కోరుట్ల - సంగెం రోడ్డు

కోరుట్ల రూరల్: కోరుట్ల పెద్దవాగు తీరం జంబిగద్దె నుంచి సంగెం మీదుగా నాగులపేట బస్టాండ్ వరకు ఉన్న బీటీరోడ్డు మరమ్మతు పనులకు రూ.97లక్షలు మంజూరయ్యాయి. టెండర్ ప్రక్రియ పూర్తయినా పనులు ప్రారంభం కాకపోవటంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

నిధులు మంజూరు

గతేడాది కురిసిన భారీ వర్షాలకు రోడ్డు దెబ్బతినడంతో మరమ్మతుల కోసం రూ.46 లక్షలు మంజూరయ్యాయి. ఆ నిధులు సరిపోవని టెండర్ వేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు మళ్లీ దెబ్బతినటం, సంగెం శివారులోని చిన్నవాగు కల్వర్టు కోతకు గురికావడంతో పరిశీలించిన ఇంజినీరింగ్ అధికారులు మరో రూ.51 లక్షలను ప్రతిపాదించగా ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు సహకారంతో మొత్తం రూ.97 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పనులకు టెండర్ ప్రక్రియ కూడా పూర్తయింది.

చేపట్టే పనులివే..

మంజూరైన పంచాయతీ రాజ్ నిధులు రూ. 97 లక్షలతో కోరుట్ల పెద్దవాగు తీరం జంబిగద్దె నుంచి సంగెం గ్రామం వరకు బీటీ రోడ్డు పనులకు మరమ్మతు, సంగెం గ్రామంలో 400 మీటర్లు సీసీరోడ్డు వేయడం, చిన్నవాగు కల్వర్టును ఎక్స్‌టెండ్ చేయటం, చిన్న వాగునుంచి నాగులపేట బస్టాండ్ వరకు బీటీరోడ్డు వేయాల్సి ఉంది. నిధులు ఏమైనా మిగిలితే నాగులపేటలో 300 మీటర్ల సీసీరోడ్డు నిర్మాణం చేపట్టేలా ప్రతిపాదించారు. 45 రోజుల క్రితమే టెండర్ ప్రక్రియ పూర్తయినా ఇంకా పనులు ప్రారంభంకావడం లేదు. దీంతో వాహనదారులు, ప్రయాణికులకు ఇబ్బందులు తప్పటం లేదు. అధికారులు చొరవ తీసుకొని త్వరగా పనులు ప్రారంభించేలా చూడాలని కోరుతున్నారు.

త్వరగా ప్రారంభించాలి



రోడ్డు మరమ్మతుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. టెండర్ పూర్తయినా పనులు ప్రారంభించకపోవడం సరికాదు. ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టాయి కాబట్టి ఇప్పటికైనా పనులు ప్రారంభించాలి.

– సుధవేణి భూమయ్య, రైతుబంధు అధ్యక్షుడు, సంగెం

చెట్ల పొదలతో ప్రమాదాలు



రోడ్డు దెబ్బతినడంతో ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకిరువైపులా చెట్ల పొదలు ఉండడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. అవస్థలు ప డుతున్నారు. త్వరగా రోడ్డు పనులు ప్రారంభించి చెట్ల పొదలను తొలగించాలి

– రాంచందర్ రావు, సంగెం

పనులు ప్రారంభిస్తాం



రూ.97 లక్షల పనులకు టెండర్ పూర్తయింది. ఇప్పటివరకూ వర్షాల కారణంగా పనులు ప్రారంభం కాలేదు. వర్షాలు తగ్గుదల పట్టడంతో త్వరగా రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం. మొదట కల్వర్టులు పూర్తిచేసి తర్వాత రోడ్డు పనులు ప్రారంభిస్తాం.

– ఆదిత్య, పంచాయతీ రాజ్, ఏఈ

రెవెన్యూ సిబ్బందిపై దాడికి యత్నం

- ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న అధికారులు
- బరితెగించి దాడికి యత్నించిన యజమానులు

రాయికల్: రాయికల్ మండలం రామారావుపల్లి పెద్దవాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు తహసీల్దార్ ఖయ్యూం ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఆకస్మికంగా దాడి చేశారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకుని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. అయితే మల్లాపూర్ మండలానికి చెందిన కొంతమంది ట్రాక్టర్ యజమానులు అర్ధరాత్రి రెవెన్యూ సిబ్బందిపై దాడికి యత్నించినట్లు తహసీల్దార్ ఖయ్యూం తెలిపారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జగిత్యాల జిల్లా :
9951602934, 9000308905
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
జగిత్యాల : రాజమల్లేశ్ - 9392460005
ధర్మపురి : వెంకటేష్ - 8008019205
కోరుట్ల : సురేశ్ - 7997958210
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899